Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :9.014(2025); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
( Fulfilled Suggests Parametres of UGC by IJMER)
Volume:14, Issue:9(3), September, 2025
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed : Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available : www.ijmer.in

# తెలుగు సాహిత్యం – అంతర్జాల మాధ్యమాలు

– డా॥ జంపాల అనూరాధ
ఎం.ఏ., ఎం.ఫిల్., పి.హెచ్.డి.
అసోసియేట్ ప్రొఫెసర్ ఆఫ్ తెలుగు
ఎస్.ఆర్. & బి.జి.ఎన్.ఆర్. గవర్నమెంట్ ఆర్ట్స్ & సైన్స్
కళాశాల (స్వయం ప్రతిపత్తి), ఖమ్మం. తెలంగాణ

## వ్యాస సంగ్రహం : (Abstract)

ఆధునిక కాలంలో సాంకేతిక రంగంలో వచ్చిన పెనుమార్పులు, మానవ జీవితాన్ని విలక్షణంగా మలుపుతిప్పాయి. ఈ సామాజిక పరివర్తనలోని మంచి చెడుల్ని పక్కన పెడితే ప్రపంచమే మానవుడి చేతిలోకి వచ్చింది. సామాజిక, వ్యక్తిగత జీవితమనే భేదం లేకుండా సాంకేతిక పరిజ్ఞానం మనిషి జీవితమంతా తానై పోయింది.

తెలుగు సాహిత్యంలో సాంకేతికత పాత్ర ఎలా ఉంది? ముఖ్యంగా ఆధునిక కాలంలో సాహిత్య ప్రగతికి ఈ సాంకేతికత ఎలా ఉపయుక్తం అవుతుంది? అని విశ్లేషించడం ఈ వ్యాస లక్ష్యం.

అంతర్జాల పరిధిలో తెలుగు భాషాసాహిత్యాల తీరుతెన్నులేమిటి? అంతర్జాలపు వివిధ అంగాలలో సాహితీ సృష్టి, వ్యాప్తి, పరిశోధన గురించి ఇందులో చర్చించాను. బహుళ వ్యాప్తిలో ఉన్న మాధ్యమాల శోధన, క్రోడీకరణ ద్వారా విషయసేకరణ చేసాను. సాహిత్య ప్రక్రియల్లో ప్రముఖమైన వాటిని అంతర్జాలపరంగా గమనించి, వాటి వ్యాప్తిని, ప్రచారాన్ని ప్రక్రియాపరంగా వివరించే ప్రయత్నం చేసాను.

అంతర్జాల వేదికలైన యూట్యూబ్, ఫేస్‌బుక్, బ్లాగ్స్, వాట్సాప్ వెబ్‌సైట్స్‌లోని సాహితీ సమాచారంతో బాటు, అంతర్జాల పత్రికలు, పుస్తకాల అమ్మకాలు, సమీక్షలు వంటి ప్రముఖ అంశాలన్నిటి వివరాల్ని అందించే ప్రయత్నం చేసాను.

ఆధునిక తెలుగు సాహిత్యంపై సాంకేతిక ముద్ర ఎంత ఉందో పరిశీలించి దాని మంచి చెడులని బేరీజు వేయటం వల్ల తెలుగు పాఠకులకీ, రచయితలకీ కూడా కొంత మేర సమాచార లభ్యత చేకూరుతుంది.

## ఉపోద్ఘాతం :

గత యాభైయేళ్ళలో ప్రపంచం గొప్ప సాంకేతిక విప్లవాన్ని చూసింది. వివిధ రంగాల్లో పరిఢవిల్లిన ఈ సాంకేతిక విజయం మానవజీవితంలో అత్యంత విలక్షణ పరిణామాన్ని నెలకొల్పింది. ముఖ్యంగా దూరశ్రవణ, దూరదర్శనలే గొప్ప విజయాలనుకొనే స్థితి నుంచి, కృత్రిమమేథతో అద్భుతాలు చేసే స్థాయికి ఈ తరంలోనే మనిషి ఎదిగాడు.

సాంకేతిక ప్రభావం అన్నిరంగాలలో లాగానే సాహిత్యరంగానికి కూడా బహుముఖంగా విస్తరించింది. చాలా మంది పాఠకులు, ప్రచురణకర్తలు, రచయితలూ దీన్ని అందిపుచ్చుకున్నారు.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :9.014(2025); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
( Fulfilled Suggests Parametres of UGC by IJMER)
Volume:14, Issue:9(3), September, 2025
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed : Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available : www.ijmer.in

ముద్రణారంగంలో 1980 ల వరకూ అక్షరాల కూర్పుతో కూడిన యంత్రాలే తెలుగునాట కనిపించాయి. కంప్యూటర్ విజ్ఞానం విస్తరించాక ముద్రణ తేలిక అయ్యింది. ఈ సాంకేతికత మరింత విస్తరించి, ప్రత్యేక పలక (ట్యాబ్) మీద రాస్తుంటే అచ్చు అక్షరాలుగా మారే సాంకేతికత వచ్చింది. ఒక భాషలో రాసిన దాన్ని అందిస్తే మరొక భాషలోకి అనువాదం చేసే విజ్ఞానం వచ్చింది. ప్రస్తుతం... రాత ప్రతిని చదువుతూవుంటే అచ్చులోకి మార్చే దాకా సాంకేతికత విస్తరించింది. ఇప్పుడు చాలా మంది రచయితలు తమ రచనని చెబుతుంటే సరాసరి అచ్చు ప్రతి తయారవుతుంది.

బహుముఖంగా విస్తరించిన అంతర్జాల సాహిత్య సంగ్రహాన్ని వివిధ అంతర్జాల రూపాల నుండి పరిచయం చేయటం వల్ల కొత్త పాఠకులకి ఉపయుక్తమైన సమాచారం లభిస్తుంది. రచయితలకి కొత్త వేదికలు పరిచయం అయ్యే అవకాశం ఉంది. పుస్తకాలని ఆన్లైన్‌లో చదివే, కొనే పాఠకులకి వివిధ రకాలైన అవకాశాలు లభ్యం అవుతాయి.

## అంతర్జాలం – సాహిత్యం :

అంతర్జాలంలో వివిధ రూపాల్లో సాహిత్యం విస్తృతంగా అందుబాటులో ఉంది. ఏ విషయాన్నైనా క్షణాల్లో అందుకోగల స్థాయి నేటి పాఠకులకి అందుబాటులో ఉంది. తెలుగుసాహిత్య పరంగా అన్ని ప్రక్రియలూ అంతర్జాలంలో అందుబాటులో ఉన్నాయి.

## అంతర్జాల పత్రికలు :

అంతర్జాలంలో తెలుగులో ప్రచురితమయ్యే అన్ని దినపత్రికలు అందుబాటులో ఉన్నాయి. ప్రతిరోజూ "FREE తెలుగు న్యూస్‌పేపర్స్" అనే యాప్‌లో వివిధ దిన ప్రతికల్ని డౌన్‌లోడ్ చేసుకుని చదువుకోవచ్చు. వివిధ వాట్సాప్ గ్రూప్స్‌కూడా తెలుగు దిన పత్రికల్ని అందిస్తుంటాయి. విశాఖ జర్నల్స్ గ్రూప్ నిర్వహించే వరుణ్ సంజయ్ ఇలాంటి వాట్సాప్‌గ్రూప్ నిర్వహిస్తున్నారు. దాని పేరు "News Papers @daily". ఇవేకాక ప్రాంతీయ, రాష్ట్రీయ, జాతీయ, అంతర్జాతీయ దినపత్రికల్ని రోజూ అందించే అనేక గ్రూపులు / యాప్‌లు అంతర్జాలంలో ఉన్నాయి.

దిన పత్రికలేకాక అనేక వార, మాస పత్రికలు కూడ అంతర్జాలంలో ఉన్నాయి. వీటిలో కొన్నిటిని చందాకట్టి చదువుకోవచ్చు. మరికొన్నిటింటిని ఉచితంగా చదువుకోవచ్చు. ఇంకొన్నింటిని ఎప్పటికప్పుడు కొని చదువుకోవచ్చు.

విషయపరంగా అంతర్జాలంలో లభించే పత్రికలు కొన్ని.....

తెలుగు e – పరిశోధన

వనితా మాలిక – స్త్రీల మాసపత్రిక

సుమతి – స్త్రీల మాస పత్రిక

నెచ్చెలి – స్త్రీల మాస పత్రిక/ విహంగ – స్త్రీల మాస పత్రిక /భూమిక– స్త్రీ వాద మాస పత్రిక

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :9.014(2025); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
( Fulfilled Suggests Parametres of UGC by IJMER)
Volume:14, Issue:9(3), September, 2025
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed : Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available : www.ijmer.in

యాజ్ఞిక దర్శిని – ఆధ్యాత్మిక మాసపత్రిక / గానకళ – సంగీతమాసపత్రిక / కొత్తపల్లి – బాలల మాసపత్రిక / తెలుగు టైమ్స్ పాఠశాల – బాలల మాసపత్రిక / వసంత మేఘం / వాకిలి / పుస్తకం /కౌముది / ప్రాణహిత / సిలికానాంధ్ర– సుజనరంజని / అచ్చంగా తెలుగు / నడుస్తున్న తెలంగాణ / మూసీ /సంచిక / సహరి / సకల / e మాట / మాలిక / ప్రాంజలి / సారంగ / వసంత – వంటి అనేక పత్రికలు వార, మాస పత్రికల రూపంలో అంతర్జాలంలో అందుబాటులో ఉన్నాయి. ఇవి అన్నిరకాల సాహిత్య రూపాన్ని అంటే కథ / కవిత / వ్యాసం / నవలా సీరియల్స్ వంటి వాటిని అందిస్తూ రచయితల్ని ప్రోత్సహించటమే కాక, వివిధ సందర్భాలలో పోటీలు నిర్వహించి బహుమతులు కూడా అందిస్తూ విశేష సాహితీసేవ చేస్తున్నాయి.

## వాట్సాప్‌లో – సాహిత్యం :

వాట్సాప్‌లో అనేక గ్రూపులు సాహితీప్రచారం, సేవ చేస్తున్నాయి. వివిధ సాహిత్య సంస్థలు నిర్వహిస్తున్న గ్రూపులే కాక వ్యక్తులు తమ అభిరుచి మేరకు నిర్వహిస్తున్న గ్రూపులు అనేకం ఉన్నాయి. వీటన్నింటిలో వేలాదిమంది సభ్యులుగా ఉండి తెలుగు సాహితీ సౌరభాల్ని ఆస్వాదిస్తున్నారు.

పుస్తక ప్రపంచం, శారదా సాహితీ సమితి, పాటల పందిరి, సమన్విత, వంటి గ్రూపులు వేలాది సభ్యులతో నడుస్తున్నాయి. ఆయా గ్రూపుల్లో వివిధ ప్రముఖ రచనలపై విశ్లేషణలు, రచయితలు స్వయంగా రాసిన కవితలు, వ్యాసాలు, కథలు చదివేందుకు అందుబాటులో ఉన్నాయి.

పాత పుస్తకాలని అమ్ముకునేందుకు లేదా ఉచితంగా ఒకరి నుంచి మరొకరు పొందేందుకు కూడా వాట్సాప్ గ్రూపులు వీలు కల్పిస్తున్నాయి. శ్రీ సదాశివుని లక్ష్మణరావు అడ్మిన్‌గా నిర్వహిస్తున్న ఓల్డ్ బుక్స్‌స్టాల్ అనే గ్రూపు ఈ విధమైన సౌలభ్యం కల్పిస్తుంది.

సాహితీ సేవలో వాట్సాప్ నియమిత సభ్యుల మధ్య సాహితీ వాతావరణాన్ని బలపరిచి, గొప్ప ప్రచారం చేస్తుందనటంలో అతిశయోక్తి లేదు. అసంఖ్యాకమైన వాట్సాప్ సమూహాలని విశ్లేషించడం చాలా కష్టం. అంతర్జాలంలోని ఇతర శాఖలలాగా ఈ వాట్సాప్ గ్రూపుల్ని కనిపెట్టలేము. ఇవి వ్యక్తిగత సమూహాలు గనక వీటికి నియమిత సంఖ్యాపరిమితి ఉంటుంది. మంచి సాహితీ విషయాల్ని, సభలు, సమావేశాలు, గ్రంథావిష్కరణలు వంటి వాటి ఆహ్వానాల్ని ఈ గ్రూపులు ఇతోధికంగా వ్యాప్తిచేసి, సాహితీ సేవలో తనవంతు పాత్ర నిర్వహిస్తున్నాయి.

## ఫేస్‌బుక్ – సాహితీసేవ :

వాట్సాప్ కంటే విస్తృతమైంది ఫేస్‌బుక్. దీనిలో తెలుగు సాహిత్యానికి సంబంధించి అసంఖ్యాకంగా ఎకౌంట్స్ ఉన్నాయి. **సాహిత్య ప్రస్థానం** పత్రిక ఫేస్‌బుక్‌లో అందుబాటులో ఉంది. **చందమామ** కథలు వంటి పిల్లల కథల ఎకౌంట్స్ అనేకం ఉన్నాయి. **మధుబాబు** ఫ్యాన్స్ అనే ఎకౌంట్ నుంచి మధుబాబు నవలలు ఆడియో రూపంలో సీరియల్స్‌గా వినే సౌకర్యం ఉంది. **భావుక** అనే గ్రూపులో వందలాది మంది రచయితలు, సాహితీప్రియులు ఏకమై వారి వారి రచనల్ని అందించటమే కాక కథలు, కవితల పోటీలు నిర్వహిస్తున్నారు.

భావుకలో వచ్చిన కథల్ని, కవితల్ని సంకలనాలుగా కూడా ప్రచురిస్తున్నారు. పదప్రహేళిక నిర్వహించి

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :9.014(2025); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
( Fulfilled Suggests Parametres of UGC by IJMER)
Volume:14, Issue:9(3), September, 2025
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed : Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available : www.ijmer.in

బహుమతులిస్తున్నారు. తెలుగు సాహిత్యానికి విశేషసేవ చేస్తున్న ఫేస్‌బుక్ గ్రూపు ఇది.

**ప్రతిలిపి** అనే గ్రూపు ద్వారా కూడా విశేషకృషి జరుగుతుంది. అయితే ప్రతిలిపి తెలుగు అనే ఫేస్‌బుక్ గ్రూపు కేవలం వార్షిక రుసుము చెల్లించిన వారికి మాత్రమే అందుబాటులో ఉంటుంది. ఈ గ్రూపులో ఉన్న సభ్యులు స్వయంగా తమ రచనల్ని ప్రతిలిపిలో అప్‌లోడ్ చేసుకోవచ్చు. ప్రతిలిపి తెలుగుకి 21,000 మంది సభ్యులున్నారు. ఈ గ్రూపులో వివిధ ప్రక్రియలకి పోటీలు కూడా జరుగుతుంటాయి. సీరియల్ రచనల్ని కూడా మాస పత్రికలో లాగా ప్రతినెలా సభ్యులు స్వయంగా రాయవచ్చు.

ఫేస్‌బుక్ లో కేవలం కవితల కోసం మాత్రమే నిర్వహించే గ్రూపులు అనేకం ఉన్నాయి. నా ప్రేమకవితలు అనే గ్రూపులో 14,000 మంది, తెలుగు కవితల గ్రూపులో 3700 మంది, TELUGU KAVITHALU గ్రూపులో 11000 మంది సభ్యులున్నారు. తెలుగు 'E' అనే గ్రూపు కూడా కవితల కోసమే నిర్వహిస్తున్నారు.

కేవలం తెలుగు సామెతల కోసం నిర్వహించే ఫేస్‌బుక్ గ్రూపులు **ఆరు** ఉన్నాయి. తెలుగు పద్యాల కోసం నిర్వహించేవి ప్రత్యేకంగా **ఐదు** గ్రూపులు ఉన్నాయి.

ఇటీవల రచయితలు తమ రచనలని ఫేస్‌బుక్‌లో తమను అనుసరించే వారి కోసం ఉంచుతున్నారు. ప్రఖ్యాత సినీదర్శకులు, రచయిత **'వంశీ'** తాను 'స్వాతి' పత్రిక కోసం రాస్తున్న **'మా పసలపూడి యాత్ర'** సీరియల్ భాగాల్ని ఫేస్‌బుక్‌లో ఉంచుతున్నారు. ఈ సీరియల్‌కి అసంఖ్యాక పాఠకులు ఫేస్‌బుక్‌లో ఉన్నారు. ప్రఖ్యాత పరిశోధకులు, రచయిత **శ్రీముత్తేవి రవీంద్రనాథ్** తన రచనల్లోని ముఖ్యభాగాల్ని ఫేస్‌బుక్‌లో తన అనుచరులతో పంచుకుంటారు. వీరి రచనలకి కూడా వందలాది మంది అభిమానులు ఉన్నారు.

ప్రముఖ కథారచయిత **ఖదీర్‌బాబు** ఇటీవల తన మూడు కథల్ని సరాసరి ఫేస్‌బుక్‌లో విడుదల చేశారు. వారానికో కథ చొప్పున ముందే ప్రకటించి విడుదల చేసిన ఈ కథలు గొప్ప సంచలనం సృష్టించాయి. ఫేస్‌బుక్‌లో విడుదలైన తర్వాత ప్రింట్ మీడియాలో ప్రచురితం కావటం విశేషం.

కాలిఫోర్నియా నుంచి **'వీక్షణం'** అనే పత్రిక కూడా ఫేస్‌బుక్‌లో అందుబాటులో ఉంది. ఈ పత్రిక వివిధ సాహితీ ప్రక్రియలను ప్రచురించటం మాత్రమే కాక, రచయితలకి వివిధ రచనల్లో పోటీలు నిర్వహించి ప్రోత్సహిస్తుంది. **'తానా'** వారి తానా పత్రిక కూడా ఫేస్‌బుక్‌లో **"జంపాల చౌదరి"** గారి అకౌంట్ నుంచి అందుబాటులో ఉంది. తెలుగు సాహితీ రంగానికి ఫేస్‌బుక్ ద్వారా లభిస్తున్న ఆదరణ అపూర్వం అని చెప్పాలి.

## వెబ్‌సైట్స్‌ – సాహిత్యం :

అంతర్జాలంలో తెలుగు సాహిత్యానికి సంబంధించి అనేక వెబ్‌సైట్స్ అందుబాటులో ఉన్నాయి. తెలుగు సాహిత్య లహరి, సాహిత్యతరంగిణి, సంచిక ఇంటర్నెట్ ఆర్కైవ్, తెలుగు థీసీస్. కాం, వంటి అనేక సైట్స్ వేలాది పుస్తకాల్ని ఉచితంగా డౌన్‌లోడ్ చేసుకునే అవకాశం కల్పిస్తున్నాయి.

సుందరయ్య విజ్ఞాన కేంద్రం – హైదరాబాద్ వారు అనేక అపురూప గ్రంథాల్ని డిజిటలైజ్ చేసి ఉచితంగా అందుబాటులో ఉంచి గొప్ప సేవ చేస్తున్నారు.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :9.014(2025); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
( Fulfilled Suggests Parametres of UGC by IJMER)
Volume:14, Issue:9(3), September, 2025
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed : Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available : www.ijmer.in

తెలుగు నవలలు ఉచితంగా డౌన్లోడ్ చేసుకునేందుకు NTREST, Novel TooN....వంటి చాలా యాప్‌లు అందుబాటులో ఉన్నాయి. Greater Telugu వెబ్‌సైట్ కూడా ఉచిత PDF లు అందిస్తుంది. ఇంకా Google Books, కిండిల్‌స్టోర్‌లలో కూడా కొన్ని గ్రంథాలు ఉచితంగా, కొన్ని డబ్బు చెల్లించి డౌన్లోడ్ చేసుకోవచ్చు. పైన తెలిపిన సైట్స్‌లో వందలాది మంది పాత, కొత్త నవలు అందుబాటులో ఉన్నాయి.

విద్యాసంబంధిత గ్రంథాలకోసం “ఫ్రీ గురుకుల్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్, E లైబ్రరీ తెలంగాణ, SR Telugu EDU వంటి బ్లాగ్స్ నుండి ఉచిత సేవ పొందవచ్చు.

పుస్తకాల అమ్మకాల కోసం చూసేవారికి లోగిలి.కాం, తెలుగు బుక్స్.in, అమెజాన్ కిండిల్‌స్టోర్ సహాయపడతాయి.

## యూట్యూబ్ – సాహిత్యం :

ప్రస్తుతం తెలుగు సాహిత్యానికి అతిపెద్ద వేదిక యూట్యూబ్. బహుళ ప్రజాదరణ కలిగిన మాధ్యమంగా యూట్యూబ్ తెలుగు సాహిత్య ప్రచారంలో అగ్రభాగంలో ఉంది.

ఆడియో కథల విభాగం యూట్యూబ్‌లో బాగా విస్తృతమైంది. “లక్ష్మిచెప్పేకథలు” ఛానల్ ద్వారా శ్రీమతి “చదలవాడ లక్ష్మి” వేలాది కథల్ని వినిపించారు. సీరియల్ నవలల్ని సైతం వినిపించారు. “కథలబడి” ఛానల్ “చందమామ కథల్ని ” ఆడియోగా విన్పిస్తుంది. “అనామిక T.V.” కూడా మోరల్‌స్టోరీస్‌ని అసంఖ్యాకంగా అందించింది. New Stories book Telugu ఛానల్ కూడా చాలా నైతిక కథల్ని ఆడియోగా విన్పించింది. **“శ్రీ పప్పు భోగారావు”** వెయ్యికిపైగా వివిధ రచయితల కథల్ని ఆడియోగా అందించారు.

చాలా మంది రచయితలు, రచయిత్రులు తమ కథల్ని, ఇతరుల కథల్ని చదివి విన్పించడం చేస్తున్నారు. పిల్లల కథలు వేలాదిగా యూట్యూబ్‌లో ఉన్నాయి. సామెతల కోసమే కొన్ని ఛానల్స్ ఉన్నాయి. పంచతంత్రం, భారతం, భాగవతం, రామాయణం వంటివి అనేక ఛానల్స్‌లో యానిమేషన్ రూపాన కూడా ఉన్నాయి. పాటల గురించిన ఛానల్స్ ముఖ్యంగా జానపదగీతాల ఛానల్స్ అసంఖ్యాకంగా ఉన్నాయి.

## ముగింపు :

అంతర్జాలంలో తెలుగుసాహిత్య ప్రచారం, సేవ ఇతోధికంగా సాగుతుంది. ప్రపంచ వ్యాప్తంగా విస్తృతం అవుతున్న సాంకేతిక విప్లవాన్ని తెలుగువారు సాహితీపరంగా అందిపుచ్చుకున్నారు. తెలుగు సాహిత్యాన్ని పుస్తక ప్రచురణ పరంగా, అంతర్జాల వ్యాప్తిపరంగా కూడా బహుముఖంగా వినియోగించుకుంటున్నారు. దీని వల్ల రచయితలకి తమ రచన ప్రజాబాహుళ్యంలోకి విస్తృతంగా వెళ్తుందనే నమ్మిక ఏర్పడింది. అమ్మకాల విషయంలో కూడా ప్రచురణకర్తలకి సాంకేతికత వల్ల ఉపయోగం ఏర్పడింది. ఇటీవల E కామర్స్ సంస్థలైన అమెజాన్, ఫ్లిప్‌కార్ట్ వంటి వాటి నుంచి అమ్ముడైన పుస్తకాల వివరాలు ఆశాజనకంగానే ఉన్నాయి.

పెరిగిన సాంకేతికత తెలుగు సాహిత్య వ్యాప్తికీ, దృష్టికీ సహాయపడుతూ ఉండటం అనేది తెలుగువారంతా ఆహ్వానించదగిన పరిణామం.

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :9.014(2025); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
( Fulfilled Suggests Parametres of UGC by IJMER)
Volume:14, Issue:9(3), September, 2025
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed : Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available : www.ijmer.in

**ఉపయుక్త గ్రంథసూచి :**


1. గణేష్. గొల్లపల్లి, అంతర్జాలంలో తెలుగు భాషా సాహిత్యాలు, ముద్రణ : కర్షక్ ఆర్ట్ ప్రింటర్స్, హైదరాబాద్, 2023
2. డా. పి.వి. లక్ష్మణరావు, అంతర్జాలం వాహికగా జరుగుతున్న తెలుగు భాషాభివృద్ధి – పరిశీలన, పి.హెచ్.డి. సిద్ధాంత వ్యాసం, ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం.
3. జి. పద్మప్రియ, అంతర్జాలంలో తెలుగు సాహితీ సౌరభం, ప్రచురణ –డి.కె.డబ్ల్యూ. కళాశాల, తెలుగుశాఖ, ముద్రణ – జులై 2017
4. వివిధ అంతర్జాల పత్రికలు
5. గూగుల్ స్టోర్
6. యూట్యూబ్ సోర్స్
7. ఫేస్‌బుక్ సెర్చ్